నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 07 జూన్ 2024 పేజీలు 8

ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిసిన ఎంపీ బాలశౌరి

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన వల్లభనేని బాలశౌరి గురువారం ఢిల్లీలో బీజేపీ పెద్దలను మర్యాదపూర్వకంగా కలిశారు. గత ఎన్డీఏ ప్రభుత్వంలో లోక్ సభ స్పీకర్ గా పని చేసిన ఓం బిర్లా, మాజీ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్నతమైన పదవులు రావాలని ఆకాంక్షిం చారు. అలాగే మచిలీపట్నం పార్లమెంట్ అభివృద్ధికి సహకారం ఇవ్వాలని కోరారు.

తంగిరాల సౌమ్యకు వెల్లువెత్తిన

ప్రజాభిమానం

నందిగామ, జూన్ 6, మేజర్ న్యూస్ :ఐదేళ్ల జగన్‌రెడ్డి విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు ఈ ఎన్నికల్లో తిరుగుబాటు చేసి కూటమి అభ్యర్థులకు అత్యధిక మెజారిటీతో ఘనవిజయాన్ని ఇచ్చారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయనని, నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానన్నారు.కూటమి నందిగామ

అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో ఎన్నికైన తంగిరాల సౌమ్యకు నియోజకవర్గ ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. గురువారం తెల్లవారుజామునుంచే అభిమానులు సౌమ్య శుభాకాంక్షలు తెలపడానికి పోటెత్తారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అంగన్‌వాడీలు వివిధ శాఖల ఉద్యోగులు సౌమ్యకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమం తరువాయి 2లో..

ఎన్నికల నిర్వహణలో అధికారుల కృషి భేష్

-సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విజయవాడ, జూన్ 6, మేజర్ న్యూస్:జిల్లాలో సాధారణ ఎన్నికలు-2024 ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు గురువారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ తదితరులతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశమయ్యారు. సీఈవో కార్యాలయానికి వివిధ ఫారాలతో అందించాల్సిన నివేదికలపై సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియతో పాటు వీటి సన్నద్ధతా కార్యకలాపాల్లో రిటర్నింగ్ , సహాయ రిటర్నింగ్, ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో అంకితభావం, నిబద్ధతతో వ్యవహరిస్తూ విధులు నిర్వర్తించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న జిల్లా ఎన్నికల పరిశీలకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గరి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలో ఆయా అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించారని కలెక్టర్ కొనియాడారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియతో పాటు ఈసీఐ నూతనంగా ప్రవేశపెట్టిన హెూం ఓటింగ్ ప్రక్రియలో భాగస్వాములైన బృందాలకు అభినందనలు తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని విధాలా సహకరించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. రెవెన్యూ

అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, వివిధ విభాగాల నోడల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, స్క్వాడ్‌లు, సెక్టార్ అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డ్రైవర్లు, పారిశుద్ధ్య సిబ్బంది, జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ అన్ని శాఖల అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

కలెక్టర్‌ను సత్కరించిన సర్వోదయ ట్రస్ట్:

అత్యంత పారదర్శకతతో జవాబుదారీతనంతో ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించిన తరువాయి 2లో..

ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించిన

జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీకి అభినందనలు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కృష్ణా జిల్లాలో ఏ విధమైన వాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా సార్వత్రిక ఎన్నికలు,ఎన్నికల కౌంటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టరు మరియు కృష్ణాజిల్లా ఎస్పీకి జిల్లా ప్రజల తరఫున మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అభినందనలు తెలియజేశారు. గురువారం మచిలీపట్నంలో

విలేకరులతో మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో ఏ విధమైన అసంఘిక సంఘటనలు కి తావు లేకుండా అన్ని రాజకీయ పార్టీలను అప్రమత్తం చేస్తూ ఎన్నికల నిర్వహించడంలో కృష్ణా జిల్లా కలెక్టర్, కృష్ణా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజల యొక్క అభిమానాన్ని పొందారని బాలాజీ అన్నారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులు,రెవెన్యూ సిబ్బంది,మున్సిపల్ పంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్, బ్యాంకు అధికారులు చక్కగా వారి సహకారం అందించి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగబద్ధంగా ఎన్నికల నిర్వహించడంలో సహకరించడం జరిగిందని బాలాజీ అన్నారు. అన్ని రాజకియా పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో గానీ కౌంటింగ్ సమయంలో గానీ, ఏ విధమైన వివాదాలకు తావు లేకుండా జిల్లా అధికారులకు సహకరించడం అభినందనీయమని అన్నారు. శాంతియుతంగా జరిగిన ఎన్నికలను వాతావరణంలోనే రాబోయే రోజులలో శాంతియుత వాతావరణాన్ని కృష్ణాజిల్లాలో కొనసాగే విధంగా అన్ని రాజకియా పార్టీలు సహకరించాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. ఏ విధమైన వ్యక్తిగత దూషణలకు పరస్పర దాడులకు తావు లేకుండా జిల్లా అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని బాలాజీ అన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలకు సహకరించిన అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లకు సబ్ డివిజనల్ పోలీస్ అధికారులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ నుండి కానిస్టేబుల్ హెూంగార్డు వరకు చేసిన కృషి కి ప్రజలు అభినందన తెలియజేశారని బాలాజీ అన్నారు. ముఖ్యంగా ఈ ఎన్నికల ప్రక్రియలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పూర్తి సహాయ సహకారాలు అందించి శాంతియుతంగా ఎన్నికలు జరగడానికి సహకరించినందుకు వారికి కూడా బాలాజీ ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ నెల 16న సివిల్స్ ప్రిలిమ్స్‌కు పటిష్ట ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విజయవాడ, జూన్ 6, మేజర్ న్యూస్:ఈ నెల 16న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించనున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష-2024కు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. యూపీఎస్సీ ఈ నెల 16న దేశ వ్యాప్తంగా సివిల్స్ ప్రిలిమ్స్ నిర్వహించనున్న నేపథ్యంలో యూపీఎస్సీ అధికారులు.. పరీక్షా కేంద్రాలున్న జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. అత్యంత ప్రతిష్టాత్మక సివిల్స్ ప్రిలిమ్స్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవం తంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై యూపీఎస్సీ అధికారులు మార్గనిర్దేశనం చేశారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖపట్నం, అనంతపురం, తిరుపతితో పాటు విజయవాడలో సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష జరగనుందని.. ఈ నేపథ్యంలో విజయవాడలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 16న ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 గం. నుంచి 4.30 గం. వరకు పేపర్-2 పరీక్ష జరగనుందని.. విజయవాడలో 25 కేంద్రాల్లో 11,112 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు రూట్ అధికారులు, సూపర్‌వైజర్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా సిబ్బంది తదితరులను నియమించినట్లు వెల్లడించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, తరువాయి 2లో..



లోకేష్ కు ఎమ్మెల్యే సౌమ్య శుభాకాంక్షలు

నందిగామ, జూన్ 6, మేజర్ న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మర్యాదపూర్వకంగా

కలిశారు. గురువారం నాడు మంగళగిరి లోకేష్ కార్యాలయంలో సౌమ్య కుటుంబ సభ్యులు మరియు టిడిపి నాయకులతో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్ కాంపిటేషన్

మొవ్వ మేజర్ న్యూస్: కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మొవ్వ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో

భాగంగా గురువారం విద్యార్థినీ విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్ కాంపిటీషన్ నిర్వహించారు. వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 7వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు శాఖా గ్రంథాలయం అధికారి టి కృష్ణకుమారి తెలిపారు.

మండలికి శుభాకాంక్షలు

చల్లపల్లి,మేజర్ న్యూస్: అవనిగడ్డ నూతన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును మోపిదేవి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త కోనేరు మారుతీ ప్రసాద్ ఘనంగా సత్కరించారు. గురువారం సాయంత్రం

అవనిగడ్డలో బుద్ధప్రసాద్ స్వగృహంలో ఆయనను కోనేరు మారుతీ ప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు కోనేరు బలరాం, చల్లపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని) మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

చల్లపల్లికి మరో వీడుకోలు వాహనం

సన్షైన్ హాస్పటల్స్ అధినేత డాక్టర్ గురవారెడ్డి వితరణ

చల్లపల్లి,మేజర్ న్యూస్ జూన్ 5 : చల్లపల్లి గ్రామానికి మరో వీడుకోలు వాహనం సమకూరింది. స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలిచిన మన కోసం మనం ట్రస్ట్ నిర్వహణలో ఈ వాహనం సేవలు అందించనుంది. హైదరాబాద్ సన్షైన్- కిమ్స్ హాస్పటల్స్ అధినేత డాక్టర్ గురవారెడ్డి వితరణతో వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు స్వచ్ఛ చల్లపల్లి సారధి డాక్టర్ డీఆర్కే ప్రసాద్ తెలిపారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమాలకు ప్రోత్సాహకునిగా నిలిచిన డాక్టర్ గురవారెడ్డి పలుమార్లు ట్రస్టు విరాళంగా అందచేశారు. తాజాగా తల్లిదండ్రులు రాజ్యలక్ష్మి సత్యనారాయణల జ్ఞాపకార్థం రూ. ఐదు లక్షలు విరాళంగా అందించగా ఆ విరాళంతో వాహనం సమకూర్చారు. గతంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పోతినేని రమేష్(రమేష్ హాస్పటల్స్) వితరణతో ఒక వీడుకోలు వాహనం సమకూరిన సంగతి తెలిసిందే.

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల నిర్వహణలో అధికారుల కృషి భేష్

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావును సర్వోదయ ట్రస్ట్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గరి నుంచి ఫలితాల

వెల్లడి వరకు ప్రతి దశలోనూ కలెక్టర్ డిల్లీరావు ప్రశంసాపూర్వక విధులు నిర్వహించినట్లు ఈ సందర్భంగా సర్వోదయ ట్రస్టు సీనియర్ సిటిజన్స్ ఫోరం

ప్రతినిధులు మోత్కూరి వెంకటేశ్వరరావు, వేమూరి బాబూరావు పేర్కొన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్రరావు, కె.మాధవి, జి.వెంకటేశ్వర్లు, ఇ.కిరణ్మయి తదితరులు ఉన్నారు.

ఈ నెల 16న సివిల్స్ ప్రిలిమ్స్‌కు పటిష్ట ఏర్పాట్లు

విద్యుత్, ఏపీఎస్ఆర్‌టీసీ, మునిసిపల్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షను విజయవంతంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. వీసీకి డీఆర్‌వో వి.శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

ప్రజాభిమానం

మధ్యాహ్నం వరకు కొనసాగింది.ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఎమ్మెల్యేగా తంగిరాల సౌమ్య త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అనుకున్న కోరిక ఫలించడంతో గురువారం నందిగామ పట్టణంలో శ్రీ సీతారామాంజనేయ

స్వామి వారి దేవస్థానంలో 108 కొబ్బరికాయలు కొట్టి కూటమి నేతలు మొక్కులు తీర్చుకున్నారు. ఈ క్రమంలో తంగిరాల సౌమ్య కూటమి గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం ఆమె టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసేందుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ భూములకు టెండర్ కం కౌలు బహిరంగ వేలం

నందిగామ, జూన్ 6, మేజర్ న్యూస్: మండలంలోని పలు దేవాలయాల భూములకు టెండర్ కం కౌలు బహిరంగ వేలం పాట కార్యక్రమంనిర్వహించనున్నట్లు ఆలయాల గ్రూప్ఈఓ గంగాధర్ తెలిపారు, పెద్దవరం పంచాయతీ పరిధిలోని నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి చెందిన య12.60 సెంట్లు, చెన్నకేశవ స్వామి ఆలయానికి చెందినయ14.22 సెంట్లు, సీతారామయ స్వామి ఆలయానికి చెందినయ14.13 సెంట్ల భూమికి చెరువు కొమ్ముపాలెం పంచాయితీ సత్రం ఆవరణలోఈనెల 10వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు భూములకు టెండర్ కం బహిరంగ కౌలు వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గంగాధర తెలిపారు, రాఘవాపురం రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు స్వామివారికి చెందిన య12.76 సెంట్ల భూములకు కవులు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఈవో గంగాధర్ తెలిపారు 12వ తేదీన తేదీ ఉదయం 10 గంటలకు నందిగామ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి చెందిన య25.53 సెంట్లు భూములకు, అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు అంబారుపేట మునేటి తీరాన గల ఓంకారేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో స్వామివారికి చెందిన య6.97 సెంట్ల భూములకు కౌలు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు, దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా ఆయా గ్రామాల ఆలయాల్లో జరిగే భూముల కౌలు బహిరంగ వేలం పాటలో ఆసక్తి గల రైతులు పాల్గొనాలని ఆలయాల ఈఓ గంగాధర్ తెలిపారు.

ఎన్డీయే పక్ష ఎంపిల సమావేశానికి హాజరు కానున్న కేశినేని శివనాథ్

-ఉండవల్లిలో పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న నాని

-అనంతరం ఢిల్లీకి పయనం

విజయవాడ, మేజర్ న్యూస్ : విజయవాడ పార్లమెంట్ మెంబర్ గా గెలిచిన కేశినేని శివనాథ్ గురువారం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి అందుబాటులో వున్న ఎంపీలు హాజరు కాగా, మిగిలిన ఎంపిలు జూమ్ కాల్ ద్వారా టిడిపిపిలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ముందుగా చంద్రబాబు నాయుడు ఎంపిలు గా గెలిచిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రజలిచ్చిన తీర్పుతో ఎవరూ ఆకాశంలో ఎగరొద్దని, ఈ విజయాన్ని సమాజ సేవకు వినియోగించాలని చెప్పారు. ఇక ఢిల్లీలో నేడు జరగబోయే ఎన్డీయే పక్ష ఎంపిల సమావేశానికి హాజరుకావాల్సి వుండటంతో కేశినేని శివనాథ్ గురువారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి విమానంలో బయల్దేరి ఢిల్లీకి చేరుకున్నారు.

1200 మందికి చేరుకు రసం పంపిణీ

నందిగామ, జూన్ 6, మేజర్ న్యూస్:సత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత చెరుకు రసం పంపిణీ 1200 మందికి కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు మజ్జిగ వితరణ కార్యక్రమం జరుగుతుంది మరియు ప్రతిరోజు 30 నుంచి 40 కూలింగ్

క్యాన్లు బాటసారులకు మంచినీళ్ల వితరణ కార్యక్రమం జరుగుతుంది .ఈరోజు 1200 మందికి చేరుకు రసం పంపిణీ కార్యక్రమం జరిగింది సత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతినెల వికలాంగులకు ఉచిత బియ్యం అందజేస్తారు.ఎండాకాలం మూడు నెలలు చలివేంద్రం మరియు ఉచిత మజ్జిగ వితరణ మరియు కూలింగ్ వాటర్ వితరణ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు రామిరెడ్డి కోటి సూర్యం తెలియజేశారు దాతలు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. నిర్వాహకులు రామి రెడ్డి కోటి సూర్యం ఈ కార్యక్రమం వర్షాలు పడేంత వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. దాతలు కళ్యాణ్ సహకారంతో చేరుకు రసం వితరణ నిర్వహించారు.

తిరుమలగిరి వెంకన్న సన్నిధికి పాదయాత్ర

–తాతయ్య సతీమణి అమ్మాజీ ఆధ్వర్యంలో యాత్ర

–పాదయాత్రలో భారీగా పాల్గొన్న మహిళలు

జగ్గయ్యపేట, జూన్ 6, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం

పార్టీ అధికారం లోకి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ,కుటమి పార్లమెంట్ సభ్యునిగా కేశినేని శివనాథ్(చిన్ని),జగ్గయ్యపేట నియోజకవర్గ కూటమి శాసనసభ్యునిగా శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో బంగారు కొట్ల సెంటర్ వద్ద గల వినాయకుని గుడి వద్ద నుండి తిరుమలగిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి (అమ్మాజీ) ,శ్రీరాం చిన్నబాబు సతీమణి శ్రీరాం శ్రీవల్లి, మహిళలు, కార్యకర్తలు,కూటమి కుటుంబ సభ్యులందరూ పాదయాత్ర చేసి మొక్కును తీర్చుకున్నారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భారీగా టిడిపి మహిళా శ్రేణులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆపద్బాంధవుడు చంద్ర రాజేశ్వరరావు

చల్లపల్లి మేజర్ న్యూస్ : పేదప్రజల ఆపద్భాంధవుడు చంద్ర రాజేశ్వరరావు అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ కొనిఅడియారు. సి ఆర్ 110 వ జయంతి సందర్భంగా స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో అయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సురేంద్ర నాథ్ బెనర్జీ మాట్లాడుతూ సంపన్న కుటుంబంలో పుట్టి సాదా సీదా జీవితం గడిపిన రాజేశ్వరరావు రైతాంగానికి , పేద ప్రజలకు ఆపద్భాంధవుడిలా సేవలందించారన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా దేశ నలుమూలల ప్రజల ఆదరాబి, మానాలు చూరగొన్నారన్నారు. అంతటి మహోన్నతమైన వ్యక్తి ఈప్రాంతం వాడు కావడం ఈప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకుడిగా ఈ ప్రాంత పేరు ప్రఖ్యాతాలను దేశ నలుమూలల చాటి చెప్పారన్నారు. దున్నేవాడికే భూమి నినాదంతో అనేకమంది పేద ప్రజలకు భూములు సాధించడంలో ముఖ్య భూమిక పోషించరన్నారు. దివి సీమ ప్రాంతంలో జరిగిన అనేక భూ పోరాటాలకు ఆధ్యుడు చంద్ర రాజేశ్వరరావు అని కొనియాడారు. ఆయన స్మారకార్థం చల్లపల్లి లో సి. ఆర్ . ట్రస్ట్ ఏర్పాటు చేసి త ద్వారా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తోలుత రాజేశ్వరరావు చిత్ర పటానికి ఆయన మనుమడు పరుచూరి రామ కోటేశ్వరరావు(రాము) పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామరావు, సిపిఐ నాయుకులు మల్లుపెద్ది బోసు, కొర్రపాటి ముఖర్జీ,కొదాటి నాగయ్య,సిద్దాబత్తుల వాసు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్న కుమారి, కంఠంనేని జోత్స్నా దేవి లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పశ్చమట్ల ధర్మరాజుకి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు శుభాకాంక్షలు

ఉంగుటూరు,మేజర్ న్యూస్ : ఉంగుటూరు నియోజకవర్గం నుండి జనసేన తరపున పోటీచేసి ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి పుప్పాల శ్రీనివాస్ పై 44945 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఉంగుటూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అనుపోజు వీర వెంకట బ్రహ్మం ఆధ్వర్యంలో సంఘ సభ్యులంతా గురువారం ఎమ్మెల్యే ధర్మరాజుని కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యలు తీర్చి సమస్యలు లేని నియోజకవర్గంగా ఉంగుటూరు నియోజక వర్గాన్ని తీర్చిదిద్దుతానని అన్నారు. ఆయనను ఇంత మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, రాత్రనక పగలనక కష్టపడి పనిచేసిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

.....4

ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

విజయవాడ, మేజర్ న్యూస్ : మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురునానక్ కాలనీ లోని ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ పార్లమెంట్ లో ఎంపి గా ఘనవిజయం సాధించిన సందర్భంగా పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేగా గెలిచి వసంత కృష్ణప్రసాద్ కు కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. ఆ తర్వాత ఒకరినొకరు శాలువతో సత్కరించు కున్నారు. వసంత కృష్ణప్రసాద్ తో పాటు వచ్చిన ఆ నియోజకవర్గ పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ కు శుభాకాంక్షలు చెప్పారు . పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారందరికీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

పెనుగంచిప్రోలు టిడిపి శ్రేణుల పాదయాత్ర

నందిగామ, జూన్ 6, మేజర్ న్యూస్: టిడిపి అభ్యర్థులు తంగిరాల సౌమ్య , కేశినేని శివనాద్ , యన్ డి యే అభ్యర్థులు విజయాన్ని పురస్కరించుకుని

రైతుపేట పార్టీ కార్యాలయం నుంచి పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ శ్రీ గోపయ్య స్వామి వార్ల దేవస్థానము వరకు టిడిపి శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. పుచ్చకాయల వెంకటేశ్వర రావు,కనగాల సోంబాబు, బోయపాటి రమేష్ ,కొర్లగుంట నరేష్ బాబు , యలమందల రామారావు పెరుమాళ్ళ వెంకటేశ్వర రావు , దాములూరు శ్రీనివాసరావు,ఉప్పుటూరి అప్పారావు ,నర్రా అప్పారావు ,కొర్లగుంట ఠాగూర్ ,కొలనాటి ప్రవీణ్ పాదయాత్ర చేసి మొక్కు చెల్లించుకున్నారు.ఈకార్యక్రమంలో శాఖమూరు స్వర్ణలత వంశీధర్,ఉన్నం నరసింహారావు, యేచూరు రాము, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ కు మొవ్వ విద్యార్థులు ఎంపిక

మొవ్వ మేజర్ న్యూస్: నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ కు మండల కేంద్రమైన మొవ్వ శ్రీ మండల కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చలమల శెట్టి తేజ పవన్ శ్రీ మోహన్ సాయి(102 మార్కులు), దర్శి వర్షిని(88 మార్కులు) సాధించి ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు ఎస్ఎంకె జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీదేవి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను, ప్రత్యేక శిక్షణ ఇచ్చిన భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు పి.ఎస్. కోటేశ్వరావు లను పాఠశాల పాఠశాల విద్యా కుటుంబం,గ్రామస్తులు అభినందించారు.

లోకేష్‌కు కేశినేని, నూతన ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు

సూర్య బ్యూరో చీఫ్ జూన్ 6 విజయవాడ: మంగళగిరి ఎమ్మెల్యే గా భారీ మెజార్టీతో గెలిచిన నారా లోకేష్ ను విజయవాడ ఎంపిగా గెలిచిన కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, తిరువూరు టిడిపి నాయకులు శావల దేవదత్తు మర్యాద పూర్వకంగా గురువారం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం లో కలిశారు. పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నీట్ ఫలితాల్లో శ్రీ గోస లైట్స్ విజయదుందుభి

మేజర్ న్యూస్ జూన్ 6 విజయవాడ: ఇటీవల ఎన్ టి ఏ ప్రకటించిన నీట్–2024 ఫలితాల్లో విజయవాడ: శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు

అత్యుత్తమ ఫలితాలు సాధించారనీ... సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించినట్లు చైర్మన్ నరేంద్ర బాబు చెప్పారు. నగరంలోని ప్రముఖ హోటల్లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ

చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన రఘురాం

జగ్గయ్యపేట, జూన్ 6, మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఉండవల్లిలోని వారి నివాసంలో మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురాం మర్యాదపూర్వకంగా కలిసారు.

ఎన్నికల నిర్వహణలో కలెక్టర్ ఎస్పీల కృషి భేష్

మచిలీపట్నం, మేజర్న్యూస్ : ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ అద్నాన్ నయీం చేసిన కృషి సఫలీకృతమైంది. ఏ చిన్న పొరపాటుకు అస్కారం లేకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఇరువురు అధికారులు ఎంతో సమన్వయంతో వ్యవహరించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల మార్గదర్శకాలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసిన కలెక్టర్, ఎస్పీలు జిల్లా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు.

కొమ్మ కోట్లు కారును ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

గన్నవరం, జూన్ 6, మేజర్ న్యూస్:గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు వైసీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరావు (కోట్లు) కారును వారి అపార్ట్మెంట్లో గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్ వద్ద పార్క్ చేసి ఉన్న కారును బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ సంఘటన తెలుసుకొని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి రామవరప్పాడు లోని కొమ్మ కోటేశ్వరరావు నివాసానికి చేరుకున్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని వినుకొండ రామారావు రాజీనామా

నందిగామ, జూన్ 6, మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి పార్టీ స్థాపించిన దగ్గర నుండి ఇప్పటి వరకు జండా మోసిన విరాభిమానికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా కేవలం జండా మోయటానికే పనిగా పెట్టుకున్న మొండితోక బ్రదర్స్ ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ఉండటం తో మనస్థాపనికి గురి కావటం తో మీ వినుకొండ రామారావు అనవసం మైన గొడవల లో నన్ను ఇరికించి నందుకు అవతల వారికీ క్షమాపణ కోరుతూ గురువారం వైసీపీ పార్టీ పట్టణ గిరిజన సంఘం అధ్యక్ష పదవికి మరియు పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలియజేశారు.